## SCR సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు 1444

1955
మార్చి, 15

### భీమ్ సేన్
### వర్సెస్
### ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం
### (వివియన్ బోస్, జగన్నాథ్ దాస్ మరియు సిన్హా, న్యాయమూర్తులు)

ఉత్తర్ ప్రదేశ్ పంచాయత్ రాజ్ చట్టం-19 47 [UP చట్టం XXVI/1947], సబ్ సెక్షన్స్ 49 (1)(2)(4) , 52 , 55 – రూల్ 84 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించింది – ముగ్గురు నిందితులు కలిసి విలువైన రూ.3-00 లను దొంగతనం చేశారు. అందులో ఒకరు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు , పంచాయత్ అదాలత్ క్రింద సెక్షన్-49 మరియు నిబంధన 84 క్రింద ప్రస్తుత కేసు చట్ట సమ్మతమేనా ? నిబంధన-84 క్రింద విచారణ చేయడం సరయినదా లేదా సాధారణ న్యాయస్థానం అధికార పరిధి క్రింద సెక్షన్ 55 క్రింద మినహాయించబడినదా?

భారత శిక్షా స్మృతిలోని సెక్షన్ 379 క్రింద మెజిస్ట్రేట్ ముగ్గురు నిందితులకు , వారు చేసిన దొంగతనం రూ.3-00 విలువకి గానూ రూ.25-00 జరిమానా విధించారు. పంచాయత్ అదాలత్ నిబంధన ప్రకారం ఏర్పాటు చేయబడిన ఉత్తర్ ప్రదేశ్ పంచాయత్ రాజ్ చట్టం-1947 ప్రకారం ఈ కేసును విచారించే అధికార పరిధి మేజిస్ట్రేట్ కి ఉందా ? అనే సందేహం కలిగింది. ముగ్గురు నిందితులలో ఇద్దరు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా మరొకరు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు.

చట్టంలోని సెక్షన్ 52 (1) నిబంధన ప్రకారం కొన్ని నిర్దిష్టమైన నేరాలు (దొంగిలించబడిన వస్తువుల విలువ రూ.50-00 మించనటువంటి నేరాలతో సహా) పంచాయత్ అదాలత్ ద్వారా గుర్తించబడి విచారణ చేయబడుతాయి.

సెక్షన్ 55 ప్రకారం పంచాయత్ అదాలత్ ద్వారా గుర్తించబడిన ఏ కేసునూ కూడా ఏ కోర్టు విచారణలోకి తీసుకోరాదు.

సెక్షన్ 49 నియమం-

49(1) – సెక్షన్ 43 సూచన మేరకు , సర్పంచ్ ప్రతీ కేసును విచారించడానికి ఐదుగురు సభ్యులతో కూడిన ఒక ప్యానెల్ ను ఏర్పాటు చేయాలి.

(2) అలా ఏర్పాటు చేయబడిన బెంచ్ లో ఒక వ్యక్తి ఫిర్యాదుదారు నివసించే గ్రామ సభ పరిధి నుండి ఉండాలి, మరో వ్యక్తి నిందితుడు నివసించే ప్రాంతం నుండి ఉండాలి. మిగతా ముగ్గురు వ్యక్తులు పైన తెలిపిన రెండు ప్రాంతాలకు చెందని వారై ఉండాలి , మరియూ నేరం జరిగి పోలీసు కేసు నమోదు చేయబడిన ప్రాంతంనుండి కనీసం ఒకరు ఉండాలి.

సెక్షన్-49(4) క్రింద రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధన-84 క్రింది విధంగా తెలుపబడినది.

"ఉత్తర్ ప్రదేశ్ పంచాయత్ రాజ్ చట్టం లో సూచించినటువంటి వివిధ ప్రాంతాలలో మరియూ వివిధ జిల్లాలలోని పార్టీల యొక్క కేసుల విచారణకు మరియూ నిర్ణయానికి సంబంధించి , ఒక నిర్దేశిత అధికారం కలిగిన పంచాయత్ అదాలత్ యొక్క న్యాయపరిధిలో కేసుల విచారణకై మరియూ బదిలీకై ఒక ప్రత్యేక బెంచ్ ను ఏర్పాటు చేసి , వేరే ప్రాంతాలనుండి వ్యక్తులను పంచాయత్ అదాలత్ సభ్యులుగా నియమించి , సర్పంచ్ ను ఛైర్మన్ గా నియమించాలి [అందులో సర్పంచ్ ఖచ్చితంగా సభ్యుడై ఉండాలి]"

ప్రస్తుత కేసులో ఉన్నటువంటి నిందితులలో ఒకరు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారవడం వలన సెక్షన్ 49(2) నిబంధన క్రింద ఒక ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. కానీ పై నియమానికి వ్యతిరేకంగా, ఏదైనా కేసులో ఉన్నటువంటి నిందితులలో ఒకరు గానీ అంతకు మించి నిందితులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి వెలుపల ఉన్నప్పటికీ, ఒక ప్రత్యేక రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేసే అధికారాన్ని సెక్షన్-84 కల్పిస్తుంది. ప్రస్తుత కేసు విచారణలో , ముగ్గురు నిందితులలో ఒకరు భిన్న రాష్ట్రానికి చెందినవారు. అందువలన ఈ కేసుకు సంబంధించి ఒక సమర్ధవంతమయిన ధర్మాసనాన్ని సెక్షన్-49 ప్రకారం ఏర్పాటు చేయడం సాధ్యపడదు.

ఒక న్యాయస్థానం యొక్క సాధారణ అధికార పరిధినుండి ఒక విషయాన్ని మినహాయించ లేదు.

దానికి సంబంధించిన విషయ పరిజ్ఞానం కలిగినటువంటి ఒక ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి , దాని సూచన మేరకు ఈ కేసు విచారణ కొనసాగించాలి. కానీ ప్రస్తుత కేసులో ఆ విధమయినటువంటి ఒక ప్రత్యేక విషయ పరిజ్ఞానం కలిగిన కోర్టు అందుబాటులో లేనందువలన సాధారణ న్యాయస్థానంయొక్క అధికార పరిధిని నిర్ణయించలేము.

సెక్షన్ –55 ప్రకారం ఈ కేసు మొత్తాన్ని మరియూ అందులోని నిందితులను అందరినీ కలిపి విచారించాల్సిందిగా తెలుపబడినది.

క్రిమినల్ అప్పిలేట్ అధికార పరిధి: క్రిమినల్ అప్పీల్ నెం.22/1954.

అలహాబాద్ హై కోర్టు క్రిమినల్ రెఫరెన్స్ నెం.121/1953 , తేదీ 27 అక్టోబర్ , 1953 నాటి తీర్పుకు, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 134(1)(c) క్రింద అప్పీలు చేయబడింది.

K.P.గుప్తా మరియు A.D.మాథుర్ (దరఖాస్తుదారు తరపున)

K.B.అస్తానా మరియు C.P.లాల్ (ప్రతివాది తరపున)

15 మార్చి , 1955 నాడు కోర్టు కింది తీర్పు వెలువరించినది.

జగన్నాథ్ దాస్ , న్యాయమూర్తి – రాజ్యాంగం లోని అధికరణ 134(1)(సి) క్రింద అలహాబాద్ హైకోర్టు మంజూరు చేసిన అనుమతికి సంబంధించిన అప్పీలు ఇది. జరిగినది ఏమనగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బందా జిల్లాలోని మాణిక్ పూర్ రైల్వే స్టేషన్ లో అప్పీలుదారునితో సహా ముగ్గురు వ్యక్తులు వస్తువులను తరలించే సమయంలో పార్సిల్ పోర్టర్స్ గా ఉన్నారు. 18 జూన్ , 1952 న రాత్రి ఆ ముగ్గురు వ్యక్తులు వారు తరలించే పార్సిల్ పోర్టర్స్ ను పగులగొట్టి అందులోని బిస్కెట్లను దొంగిలించడం రైల్వే స్టేషన్ కు అనుబంధంగా ఉన్న వాచ్ మెన్ మరియు వార్డు సిబ్బంది చూశారు. ఆ వెంటనే హెడ్ వాచ్ మెన్ రాంప్రసాద్ రైల్వే రక్షకదళం యొక్క సబ్–ఇన్స్పెక్టర్ కు మొదటగా సమాచారం అందించారు. 1952 జూన్ 20 న రైల్వే పోలీసులు భారతీయ శిక్షా స్మృతిలోని సెక్షన్ (379) కింద ఛార్జి షీట్ దాఖలు చేశారు. ఈ కేసును రైల్వే మెజిస్ట్రేట్ , మాణిక్ పూర్ వారు పరిగణనలోనికి తీసుకున్నారు. ముగ్గురు నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. 15 జులై , 1952 న మెజిస్ట్రేట్ ఈ ముగ్గురిని దోషులుగా నిర్ధారించి ఒక్కొక్కరికి రూ.25 జరిమానా విధించారు. ఈ నేరారోపణకు వ్యతిరేకంగా ప్రస్తుత అప్పీలుదారు సెషన్స్ జడ్జి , బాండా కు తీర్పును పునః సమీక్ష చేయమని దరఖాస్తు చేశారు. ప్రస్తుత తరుణంలో ఉత్తర్ ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం–1947 ప్రకారం పంచాయత్ ఆదాలత్ కు కొన్ని నిర్దిష్టమయిన విషయాలలో నేర (క్రిమినల్) అధికార పరిధి ఉందని తెల్పడం అత్యావశ్యకం. పైన తెలిపిన చట్టం ప్రకారం ఈ కేసును పంచాయత్ అదాలత్ ద్వారా విచారించాలని, రైల్వే మెజిస్ట్రేట్ కు ఈ కేసును విచారించే అధికార పరిధి లేదని , సెషన్స్ జడ్జి గారి ముందు ప్రస్తావించారు. ఈ అంశాన్ని సెషన్స్ జడ్జి గారు పరిగణనలోకి తీసుకున్నారు , మరియు రైల్వే మెజిస్ట్రేట్ విధించిన జరిమానాను మరియు శిక్షను రద్దు చేయాలంటూ హైకోర్టు కు నివేదించారు. రైల్వే

మెజిస్ట్రేట్ కు అధికార పరిధి ఉందనే అంశం హైకోర్టు సింగిల్ జడ్జి గారి ముందుకు వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన అధికార పరిధి రైల్వే మెజిస్ట్రేట్ గారికి ఉందనే అంశంపై హైకోర్టు సింగిల్ జడ్జి గారు విభేదించారు. తమ స్వంత తీర్పుకు ప్రతికూలంగా స్పందిస్తూ , హైకోర్టు యొక్క విచక్షణాధికారాలను ప్రస్తావిస్తూ , ఈ కేసును సుప్రీం కోర్టుకు అప్పీలు చేయుటకు తగినదిగా ధృవీకరించారు. అప్పీలుకు అనుమతి ఇవ్వడం సరయినదని న్యాయమూర్తి భావించడాన్నిబట్టి మనకు ప్రయోజనం కలిగించే ఒకానొక ప్రశ్నను ఆయన స్వయంగా నిర్ణయించి ఉండవచ్చు.

ఈ విధంగా లేవనెత్తిన అధికార పరిధికి సంబంధించిన ప్రశ్నను నిర్ణయించడానికి ఉత్తర్ ప్రదేశ్ పంచాయత్ రాజ్ చట్టం-1947 లోని కొన్ని నిబంధనలను నియమాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఈ చట్టం , 1952 మరియు 1955 లలో సవరించబడింది. ఈ సవరణలు ప్రస్తుత కేసుకు వర్తించవు. ఈ చట్టంలోని సెక్షన్-3 ప్రకారం నేరం జరిగినప్పుడు శిక్షను ఖరారు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రతీ గ్రామానికీ లేదా కొన్ని గ్రామాల సమూహానికి ఒక గ్రామ సభను ఏర్పాటు చేయుటకు పేర్కొనబడినది. సెక్షన్-42 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం లేదా నిర్దేశిత అధికారం ద్వారా జిల్లాలను మండలాలుగా , మండలాలను ప్రాంతాలుగా విభజించవచ్చు. ప్రతీ ప్రాంతంయొక్క న్యాయపరిధి దానికి అనుబంధంగా ఏర్పడినటువంటి గ్రామ సభ పరిధిలోకి వస్తుంది. భౌగోళికంగా పక్కపక్కనే ఉన్న ప్రాంతాలకోసం ఏర్పాటు చేయబడిన గ్రామ సభల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ అదాలత్ ను ఏర్పాటు చేయాలి. సెక్షన్-43 ప్రకారం ప్రతీ గ్రామ సభ, దాని ప్రాంత పరిధిలో శాశ్వతంగా నివసించే నిర్దేశిత అర్హతలు కలిగిన ఐదుగురు పెద్దలను పంచాయితీ పెద్దలుగా ఎన్నుకోవాలి. గ్రామసభలచే ఎన్నుకోబడిన ఐదుగురు పెద్దలు ఆ ప్రాంతంలో ప్యానెల్ గా ఏర్పడాలి. సెక్షన్-43 ప్రకారం ఎన్నుకోబడిన వారిలో , ఒకరిని సెక్షన్-44 ప్రకారం పంచాయతీ అదాలత్ కు సర్పంచ్ గా ఎన్నుకోవాలి. అలా ఎన్నుకోబడిన వ్యక్తి ఆ పంచాయతీ అదాలత్ లో జరిగే విచారణాలను అన్నిటినీ భద్రపరచాలి. ఉత్తర్ ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని మిగతా సెక్షన్ లను గమనిస్తే , పంచాయతీ అదాలత్ తన అధికార పరిధిలో తలెత్తే సివిల్ మరియూ క్రిమినల్ అన్ని వివాదాలనూ మరియూ కేసులనూ పరిష్కరించే అధికార పరిధి కలిగియుంది. అయితే ప్రస్తుత కేసు క్రిమినల్ అధికార పరిధి విభాగానికి సంబంధించిన భాగాలను మాత్రమే గమనిస్తే సరిపోతుంది. సెక్షన్ 52(1) నిబంధన ఏమనగా:- పంచాయత్ అదాలత్ అధికార (న్యాయ) పరిధిలో జరిగిన నేరాలు ఆ పంచాయత్ అదాలత్ ద్వారా గుర్తించబడి విచారించబడతాయి. సెక్షన్ 52(1) లో పేర్కొన్న క్లాజులు భారతీయ శిక్షా స్మృతి కింద మరియు అక్కడ పేర్కొన్న ఇతర స్థానిక చట్టాల ద్వారా

గుర్తించబడి, పంచాయతీ అదాలత్ ద్వారా విచారించబడతాయి. భారతీయ శిక్షా స్మృతిలో సెక్షన్–379 ప్రకారం దొంగిలించబడిన వస్తువులయొక్క విలువ రూ.50 కి మించని సందర్భాలలో మాత్రమే ఆ నేరాన్ని విచారించే అధికార పరిధి అదాలత్ కు ఉంటుంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్–1898, సెక్షన్–51(1) ప్రకారం ఈ చట్టం క్రింద ఏర్పాటయిన ప్రతీ కేసు నేరం జరిగిన ప్రాంతంలోని పంచాయత్ అదాలత్ లో సర్పంచ్ ముందు ప్రవేశపెట్టబడుతుంది. సెక్షన్–85 ప్రకారం సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేస్తే తప్ప , సెక్షన్–55 ప్రకారం పంచాయత్ అదాలత్ ఏ కేసును కూడా పరిగణనలోకి తీసుకోకూడదు. చాలా రోజులనుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసుల యొక్క న్యాయాన్ని తప్పుదోవ పట్టించే పంచాయతీ అదాలత్ యొక్క అధికార పరిధిని రద్దు చేయడానికి , సెక్షన్–85 ప్రకారం సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కు నిర్దేశిత అధికారం కలదు. కేసుల విచారణకు అవసరమైన యంత్రాంగాన్ని మరియూ వాటిని పరిష్కరించేందుకు అవసరమయిన బెంచ్ ల ఏర్పాటుకు సెక్షన్–49 అవకాశం ఇస్తుంది. క్రిమినల్ కేసులకు సంబంధించి పైన తెలిపిన సెక్షన్ మొత్తాన్ని ఏర్పాటు చేయడం క్రింది విధంగా ఉంది.

49(1)–సర్పంచ్ , ప్రతీ కేసును విచారించడానికి ఐదుగురు సభ్యులతో కూడిన ఒక ప్యానెల్ బెంచ్ ను ఏర్పాటు చేయాలి. (సెక్షన్ (43) ప్రకారం , పైన తెలిపిన విధంగా బెంచ్ లోని కనీసం ఒక వ్యక్తి సాక్ష్యాలను, విచారణాలను రికార్డు చేయాలి.

(2) అలా ఏర్పాటు చేయబడ్డ బెంచ్ లో ఒక వ్యక్తి ఫిర్యాదుదారు నివసించే గ్రామ పరిధి నుండి ఉండాలి. మరో వ్యక్తి నిందితుడు నివసించే ప్రాంతం నుండి ఉండాలి. మిగతా ముగ్గురు వ్యక్తులు పైన తెలిపిన రెండు ప్రాంతాలకు చెందని వారై ఉండాలి.

(3) ...........

(4) పైన తెలిపిన సెక్షన్ లో లేనప్పటికీ వివిధ పార్టీలు , లేదా గ్రామ సభలు లేదా ప్రాంతాల మధ్య ఏర్పడే ఏదైనా వివాదాలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నియమ నిబంధనల ప్రకారం, ప్రత్యేక రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయవచ్చు.

ప్రస్తుత ప్రయోజనానికి సంబంధించి సెక్షన్–84 యొక్క ఉప విభాగం యొక్క నియమం క్రిందివిధంగా ఉంది.

ఉత్తర్ ప్రదేశ్ పంచాయత్ రాజ్ చట్టంలో సూచించనటువంటి వివిధ ప్రాంతాలలో , వివిధ జిల్లాలలోని పార్టీల యొక్క కేసుల విచారణకు మరియూ నిర్ణయానికి సంబంధించి ఒక నిర్దేశిత

అధికారం కలిగిన పంచాయత్ అదాలత్ యొక్క న్యాయపరిధిలో కేసుల విచారణకై మరియూ బదిలీకై ఒక ప్రత్యేక బెంచ్ ను ఏర్పాటు చేసి, వేరే ప్రాంతాల నుండి వ్యక్తులను పంచాయతీ అదాలత్ సభ్యులుగా నియమించి సర్పంచును ఛైర్మన్ గా నియమించాలి [అందులో సర్పంచ్ ఖచ్చితంగా సభ్యుడై ఉండాలి.]

చట్టంలోని పై నిబంధనలను ప్రస్తావిస్తూ అధికార పరిధికి సంబంధించిన ప్రశ్న తలెత్తుతుంది. పోలీసులు దాఖలు చేసిన చార్జిషీట్ ప్రకారం ఈ కేసుకు సంబంధించినటువంటి వస్తువుల విలువ రూ.3. మాణిక్ పూర్ పరిధిలోనే ఈ నేరం జరిగిందనడంలో ఎటువంటి సందేహం లేదు. అందువల్ల సెక్షన్ 51 మరియూ 52 ప్రకారం, మాణిక్ పూర్ లోని పంచాయత్ అదాలత్ కు ఈ కేసును విచారించే అధికార పరిధి ఉందని ప్రాథమికంగా నిర్ధారణ అవుతుంది. అందువల్ల చట్టంలోని సెక్షన్-55 క్రింద ఈ కేసుయొక్క అధికార పరిధి సాధారణ మెజిస్ట్రేట్ నుండి నిషేదించబడినట్లుగా కనిపిస్తుంది. కావున సెక్షన్-85 క్రింద ఎటువంటి ఉత్తరువులు జారీ చేయడానికి సంబంధించినటువంటి సూచనలు చేయలేదు. కానీ అదాలత్ ద్వారా ఈ అధికార పరిధిని అమలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఈ చట్టంలోని సెక్షన్-49 క్రింద పంచాయత్ అదాలత్ అధికార పరిధిలో ఏదయినా క్రిమినల్ కేసును విచారించడానికి సర్పంచ్ అధ్వర్యంలో ఐదుగురు వ్యక్తులతో ప్రత్యేక బెంచ్ ను ఏర్పాటు చేయాలి. పైన తెల్పిన ఐదుగురు వ్యక్తులలో ఒకరు మాణిక్ పూర్ గ్రామ సభ [నేరం జరిగిన ప్రాంతం మరియూ పోలీస్ కేసు నమోదు చేయబడి ఉండాలి] నుండి , మరొకరు నిందితుడి యొక్క గ్రామ సభ నుండి మరియూ మిగతా ముగ్గురు పైన తెలిపిన ఇరు ప్రాంతాల నుండీ కాకుండా , వెలుపల గ్రామ సభల నుండి ఉండాలి. ఒకే నిందితుడు మాత్రమే ఉన్నటువంటి నేరంలో లేదా ఒకరికంటే ఎక్కువ మంది నిందితులు ఉన్న నేరాలలో , నిందితులందరూ ఉత్తర్ ప్రదేశ్ లోని ఒకే గ్రామ సభ పరిధి లోకి వచ్చే సందర్భాలలో , నేర విచారణలో ఏ విధమయినటువంటి అవరోధాలు ఏర్పడవు. కానీ ప్రస్తుత కేసులో నిందితులలో ఒకరైన తులసి , మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్ పూర్ ప్రాంతానికి చెందినవారు. కావున ప్రస్తుత తరుణం లో సెక్షన్ 49(2) క్రింద ఖచ్చితమయిన రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. అందువల్ల సెక్షన్ 49(4) మరియూ దాని క్రింద రూపొందించబడిన నియమాలను అవలంబించవలసి ఉంటుంది. వివిధ ప్రాంతాలలో ఒకరికంటే ఎక్కువ మంది నిందితులు ఉన్నటువంటి కేసులను విచారించడానికి అవసరమైన ప్రత్యేక ధర్మాసనాన్ని సంబంధిత నియమం-84 సూచిస్తుంది. ఉత్తరప్రదేశ్ లో నివసించే వారికి ఈ నియమం వర్తిస్తుందనే విషయం సమ్మతం అయినప్పటికీ , ఉత్తర ప్రదేశ్ కు వెలుపల నివసించే వారికి సంబంధించి ఏ నియమాన్ని

వర్తింపజేసే విషయమై ఒక నిర్థిష్టమయిన వాదన జరగాల్సి ఉంది. ప్రస్తుత కేసులో పైన తెలిపినటువంటి నియమం సెక్షన్-49(4) క్రింద చెల్లుబాటు అవుతుందా లేదా అనేది పరిగణనలోకి తీసుకుంటే సరిపోతుంది. వివిధ ప్రాంతాల లేదా గ్రామ సభలమధ్య ఉత్పనమయ్యే వివాదాలను పరిష్కరించడానికి అవసరమయినటువంటి నియమాలను రూపొందించి తదనుగుణంగా ప్రత్యేక రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేసే అధికారాన్ని సెక్షన్-49(4) ప్రభుత్వానికి ఇస్తుంది. పైన పేర్కొన్న ప్రాంతాలు లేదా గ్రామసభలు , అనగా చట్టానికి లోబడి ఏర్పడినటువంటివి. రాష్ట్రం వెలుపల ఉన్న వ్యక్తికి సంబంధించి నియమాలను రూపొందించదనికి సెక్షన్ 49(4) అధికారం ఇవ్వదు. సెక్షన్ 49(4) లో తెలుపబడినట్లు , “ఏ ఇతర ప్రయోజనం” అనగా పంచాయత్ అదాలత్ యొక్క కేసుల విచారణకు అవసరమయినటువంటి పూర్తి యంత్రాంగం అందుబాటులో ఉన్నపుడు మాత్రమే ఈ మొత్తం కేసును విచారణకు చేపట్టవచ్చు. ప్రస్తుత కేసులో కనీసం నిందితులలో ఒకరు [అప్పీలుదారు కాకపోయినప్పటికీ] చట్టం యొక్క స్థానిక పరిధి వెలుపల ప్రాంతం నుండి వచ్చిన వ్యక్తి, కావున అక్కడి నిబంధనలకు లోబడి చెల్లుబాటు అయ్యేవిధంగా పంచాయతీ అదాలత్ ధర్మసనాన్ని ఏర్పాటు చేసి దాని అధికార పరిధిలో ముగ్గురు నిందితులను కలిపి విచారించలేరు. పై చట్టం లోని సెక్షన్-55 ప్రకారం సాధారణ క్రిమినల్ కోర్టు అధికార పరిధికి లోబడి ప్రస్తుత కేసును విచారణకు తీసుకోలేదు. సెక్షన్-49(4) లో తెలుపబడినటువంటి “ఏ యితర ప్రయోజనం” అనగా పంచాయతీ అదాలత్ యొక్క అధికార పరిధిని ఒక రాష్ట్ర శాసనసభ ద్వారా చట్టబద్ధమయిన నిబంధన ప్రత్యక్షంగా గానీ లేదా ప్రతినిధి బృందం ద్వారా మరియూ నిబంధనల ద్వారా అటువంటి అధికార పరిధిని అమలు చేయడానికి కావలసిన నియమ నిబంధనలను నిర్ణయించడానికి బయటి వ్యక్తిని ప్రభావితం చేసే ఒక నియమాన్ని అధికారికంగా రూపొందించవచ్చు. రాష్ట్రానికి వెలుపల ఉన్నటువంటి వ్యక్తులు మరియు పార్టీలతో ఒక ప్రత్యేక రాజ్యాంగ ధర్మసనాన్ని ఏర్పాటు చేయడం నిబంధన-84 ప్రకారం వ్యతిరేకం. కావున ప్రస్తుత కేసులో ఉన్నటువంటి ముగ్గురు నిందితులలో ఒకరు వేరే రాష్ట్రానికి చెందినవారు కావడం వలన , చట్టం లోని సెక్షన్-49 ప్రకారం ఒక సమర్ధవంతమయిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేయడం సాధ్యం కాదు.

ప్రస్తుత పరిస్థితులలో , సాధారణ క్రిమినల్ కోర్టులో ఈ కేసు విచారణకు అడ్డుకట్ట పడుతుందా అనేది పరిగణించాల్సి ఉంది. సాధారణ క్రిమినల్ కోర్టుయొక్క అధికార పరిధి , చట్టం లోని సెక్షన్-55 ద్వారా నిర్వచించబడినది. కానీ సెక్షన్-55 ద్వారా సాధారణ క్రిమినల్ కోర్టుకు సంక్రమించినటువంటి అధికార పరిధిలో ఈ కేసు ఇముడుతుందా అనేది గమనించాల్సిన విషయం. ఎందుకంటే చట్టంలోని

నిబంధనల ప్రకారం పంచాయత్ అదాలత్ ద్వారా గుర్తించదగిన ఏదయినా కేసును ఏ న్యాయస్థానం కూడా పరిగణనలోకి తీసుకోదు. చట్టంలోని సెక్షన్-2( a) ప్రకారం 'కేసు' అనగా పంచాయత్ అదాలత్ ద్వారా విచారణ చేయదగిన నేరానికి సంబంధించిన క్రిమినల్ ప్రొసీడింగ్ మరియూ పంచాయత్ అదాలత్ తో కూడిన ప్రత్యేక బెంచ్ గురించి తెలుపబడింది. అనగా సెక్షన్ 2( a) మొత్తం విచారణను, అందులోని నిందితులందరినీ కలిపి ఉంచినట్లు స్పష్టంగా తెలుపుతుంది. ఈ నిబంధన క్రింద కేసు విచారణకు అవసరమయినటువంటి పూర్తి యంత్రాంగం అందుబాటులో ఉన్నపుడు మాత్రమే ఈ మొత్తం కేసును విచారణకు చేపట్టవచ్చు. ప్రస్తుత కేసులో కనీసం నిందితులలో ఒకరు [అప్పీలుదారు కాకపోయినప్పటికీ] చట్టంయొక్క స్థానిక పరిధి వెలుపల ప్రాంతంనుండి వచ్చిన వ్యక్తి కావున, అక్కడి నిబంధనలకు లోబడి చెల్లుబాటు అయ్యేవిధంగా పంచాయత్ అదాలత్ ధర్మాసనాన్ని ఏర్పాటు చేసి దాని అధికార పరిధిలో ముగ్గురు నిందితులను కలిపి విచారించలేరు. పై చట్టంలోని సెక్షన్-55 ప్రకారం సాధారణ క్రిమినల్ కోర్టు , తన అధికార పరిధికి లోబడి ప్రస్తుత కేసును విచారణకు తీసుకోలేదు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్-5 ప్రకారం , క్రిమినల్ కోర్టుల అధికార పరిధి సమగ్రమయినదని గుర్తుంచుకోవాలి. భారతీయ శిక్షా స్మృతి క్రింద ఉన్న అన్ని నేరాల పైన తెలిపిన నిబంధనల ప్రకారం దర్యాప్తు చేయబడుతాయి , విచారించబడుతాయి మరియూ పరిష్కరించబడుతాయని ఈ సెక్షన్ ఆదేశిస్తుంది. ఉత్తర్ ప్రదేశ్ పంచాయత్ రాజ్ చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే యంత్రాంగాన్ని ఏదయినా ప్రత్యేక కేసు విచారణ కోసం ఏర్పాటు చేయనంతవరకూ సెక్షన్-5 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ క్రింద సాధారణ క్రిమినల్ కోర్టు యొక్క అధికార పరిధిని మినహాయించ లేము. ఒక కోర్టుయొక్క సాధారణ అధికార పరిధినుండి ఒక విషయాన్ని మినహాయించాలంటే, దానికి సంబంధించిన విషయ పరిజ్ఞానం కలిగినటువంటి ఒక ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేసి , దాని సూచన మేరకు ఈ కేసు విచారణను కొనసాగించాలి. కానీ ప్రస్తుత కేసులో ఆ విధమయినటువంటి ఒక ప్రత్యేక విషయ పరిజ్ఞానం కలిగిన ధర్మాసనం అందుబాటులో లేనందువలన సాధారణ న్యాయస్థానం యొక్క అధికార పరిధిని నిర్ణయించలేము.

అందువలన , రైల్వే మెజిస్ట్రేట్ కు ఈ కేసును విచారించే అధికార పరిధి ఉందని మేము భావిస్తున్నాము.

తదనుగుణంగా , అప్పీలు కొట్టివేయబడినది.

అప్పీలు కొట్టివేయబడినది.